Date : 12-Nov-2009 Edition : Hyderabad Page No.: 17 Page Name: n.a. Size: 197.51 sq. cm

Sector: FMCG Circulation: 91235 AVE: Rs.44439.78 Frequency: Daily

Publication: Andhra Jyothi - Hyderabad Andhra Jyothi Title: 7UP Stars with Arjun

# Andhra Jyothi - Hyderabad Andhra Jyothi

## 7 అప్ స్టార్స్ విత్ అర్జున్



విజేతలతో అల్లు అర్జున్

'పోటీ అన్న తరువాత గెలుపోటములు సహజం. గెలిస్తే అందరికీ సంతోషమే.. అలాగని ఓడిపోతే కృంగిపోవాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా ఇలాంటి పోటీ సందర్భాల్లో..! నేను కూడా డ్యాన్స్ కాంపిటీషన్‌లలో చాలాసార్లు ఓడిపోయాను. అలాగని ఎప్పుడూ బాధపడలేదు. ఈ రోజు నన్నెవరైనా ఓడిపోయావు అని అనగలరా..? మన టైమ్ కోసం వెయిట్ చేయాల్సిందే..' అంటున్నాడు టాలీవుడ్ స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్. 7 అప్ స్టార్ విత్ అల్లు అర్జున్ అంటూ శీతల పానీయాల సంస్థ 7 అప్ నిర్వహించిన ఓ పోటీలో విజేతలను ఎన్నుకోవటానికి ప్రత్యేకంగా విచ్చేశారాయన. వేలాది మంది పాల్గొన్న ఈ పోటీ లో పలు వడపోతల తరువాత ఎన్నికైన 20 మంది సెమీ ఫైనలిస్ట్‌ల ప్రతిభను ప్రత్యక్షంగా వీక్షించి, విజేతలను ఎన్నుకున్నారు.

### మీడియాతో మాట్లాడుతూ

అనంతరం మీడియాతో ముచ్చటిస్తూ... ఎంతో టాలెంట్ మన రాష్ట్రంలో ఉంది. ఇలాంటి పోటీల ద్వారా వారిలోని ప్రతిభ వెలికి వస్తోంది. ఇక్కడకు వచ్చిన అభ్యర్థుల ప్రతిభ చూస్తుంటే ఆశ్చర్యం వే స్తోంది. ముఖ్యంగా కాళ్లు లేకపోయినా ఫరీద్ చేసిన నృత్యం ఎంతో స్ఫూర్తి కలిగించింది. ఎంతో మంది ఆయన నుంచి నేర్చుకోవాలి. ఇప్పుడు విజేతలుగా నిలిచిన ఏడుగురుతో త్వరలో ఓ వీడియో ఆల్బంలో నటించనున్నాను. కచ్చితంగా అది అందరినీ ఆకట్టుకుంటుంది..' అన్నారు. ఆ వీడియో కోసం ఏ తరహా పాటను ఎంపిక చేశారని అడిగినప్పుడు ' ఇప్పటికే ఓ పాటను అనుకున్నాం. ఆ పాటను షూట్ చేసుకోవటానికి అనుమతి లభిస్తే వెంటనే స్టార్ట్ చేస్తాం. అప్పటి వరకూ ఆ పాట ఏమిటనేది చెప్పలేను కానీ.. జానపద టచ్ ఉన్న గీతం అని మాత్రం చెప్పగలను' అన్నారు.

త్వరలో ఆర్య-2 చిత్రం విడుదలవుతుంది అని చెప్పిన అర్జున్ 'ఇప్పటికే ఆ చిత్రంలోని రింగ రింగ పాట జనాల్లో విపరీతంగా వెళ్లిపోయింది. వారి అంచనాలను మించి ఈ పాటకు నా నృత్యం ఉంటుంది' అన్నారు. మీరెక్కువగా వెస్ట్రన్ స్టైల్స్‌ను అనుసరిస్తున్నట్టున్నారు. అదీగాక ఆర్య-2లో మీ లుక్స్ అన్నీ కూడా విభిన్నంగా ఉన్నాయి.. నా మనసు ఇండియన్ కానీ నా లుక్ మాత్రం వెస్ట్రన్... ఇక ఆర్య-2 అంటారా అదంతా దర్శకుని ఇంట్రెస్ట్ ప్రకారం జరిగింది. అశ్విన్, సమీర్ లాంటి డిజైనర్లు, స్టైలిస్ట్‌లు చాలా కష్టపడ్డారు. చక్కటి లుక్స్ అందించారు...' అని చెప్పారు.



స్టెప్స్‌తో అదరగొట్టిన ఫరీద్ బాబా

– సిటీలైఫ్ ప్రతినిధి



© Andhra Jyothi - Hyderabad Andhra Jyothi www.andhrajyothy.com